# ప్రజాజ్యోతి

నిజామాబాద్ కామారెడ్డి

మంగళవారం । 25 । ఫిబ్రవరి । 2025 । పేజీలు: 4




2

## కాంగ్రెస్ అభ్యర్థులకే టీజేఎస్ మద్దతు

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిచేది

# బీజేపీ అభ్యర్థులే




### తెలంగాణలో సీఎం రేవంత్ రెడ్డి అనుభవం లేని పాలన సాగిస్తున్నాడు

### మహబూబ్ నగర్ పార్లమెంటు సభ్యురాలు జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ

**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి ఫిబ్రవరి 24.** పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం మహబూబ్ నగర్ పార్లమెంటు సభ్యురాలు, బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ ప్రచారం కోసం కామారెడ్డి వచ్చేసిన సందర్భంగా మొదట బీజేపీ జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. అనంతరం బార్ అసోషియేషన్ కార్యాలయం వద్ద న్యాయవాదులతో సమావేశంలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమం తర్వాత జిల్లా గ్రంథాలయం వద్ద పట్టభద్రులు ఓటర్లను కలవడం జరిగింది. ఈ సందర్భంగా డీకే అరుణా ! మాట్లాడుతూ ఎన్నికల ముందు ఉపాధ్యాయులు, గ్రాడ్యుయేట్లకు కాంగ్రెస్ పార్టీ అనేక హామిలిచ్చింది. హామీలను నెరవేర్చలేక వాళ్ళ అభ్యర్థిని పెడితే ఎక్కడ ప్రశ్నిస్తారోనని భయంతో అభ్యర్థిని పెట్టలేదు బీజేపీని ..మిగతా 2లో



### పట్టభద్రుల ఎమ్మెల్సీ కాంగ్రెస్

## అభ్యర్థిని గెలిపించండి

### మాజీ మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్

**ఎల్లారెడ్డి, ఫిబ్రవరి 24, (ప్రజా జ్యోతి)** రాష్ట్రంలో ఈ నెల 27వ తేదిన జరుగనున్న పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ, సోమవారం ఎల్లారెడ్డి పట్టణంలో ఎమ్మెల్యే మదన్మోహన్ ఆదేశాల మేరకు కాంగ్రెస్ నాయకులు, మాజీ మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్, పట్టణ అధ్యక్షులు, మాజీ కౌన్సిలర్లతో కలిసి, ఎమ్మెల్సీ పట్టభద్రుల ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. గడప గడపకు పట్టభద్రుల వద్దకు తిరుగుతూ... వారితో మాట్లాడుతూ... బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పేదల పెన్నిధి .. అభివృద్ధి వారధి పట్టభద్రుల ఎమ్మెల్సీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి వూట్కూరికి బ్యాలెట్ పేపర్ లో సీరియల్ నెంబర్ 2 పై మొదటి (1) ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు వినోద్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు మంచిర్యాల విద్యాసాగర్, మాజీ కౌన్సిలర్ నీలకంఠం, నియోజకవర్గ క్రిస్టియన్ మైనార్టీ అద్యక్షులు కారంగుల సుజిత్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### ఆఖరి మజిలీకి

# చివరివరకు కష్టాలే



### దారిలేక నానా అవస్థలు

నాగిరెడ్డిపేట్,ఫిబ్రవరి24(ప్రజాజ్యోతి) ప్రతి మనిషి జీవితంలో ఆఖరి మజిలీ వ్యక్తి మృతి చెందిన వెంటనే హైందవ సాంప్రదాయంలో ఖననం చేయడం అనే సాంప్రదాయం నిర్వహిస్తారు. కాగా మృతి చెందిన వ్యక్తికి ఘనంగా అంత్యక్రియలు నిర్వహించి తుది వీడుకోలు పలికే వైకుంఠ ధామంకు దారి లేక మండలంలోని ఆత్మకూరు గ్రామ ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. వివరాలకు వెళ్తే సోమవారం గ్రామానికి చెందిన మంగలి పోచయ్య 65 మృతి చెందగా అంత్యక్రియల కోసం వైకుంఠధామం కు తీసుకెళ్లేందుకు సరైన దారి లేక నానా అవస్థలు పడి పంట పొలం నుంచి, ముళ్ళ పొదల నుంచి మృతదేహమును బంధుమిత్రుల సమూహంతో స్మశానం వరకు తీసుకెళ్లినట్లు గ్రామస్తులు తెలిపారు. కాగా గతంలో కూడా ఇలా చాలాసార్లు జరిగిందని స్మశాన వాటికకు దారి కోసం ప్రజావాణిలో ఫిర్యాదు చేయగా స్థానిక తహసిల్దార్ శ్రీనివాస్ క్షేత్ర పర్యటన చేసి దారి కోసం భూములను పరిశీలించారు. పరిశీలించి కూడా దాదాపు సంవత్సరమైనా దారి కోసం చర్యలు తీసుకపోవడంతో స్మశానం చుట్టుపక్కల ఉన్న రైతులు పంట భూములలో వరి నాటు వేసి పంటను పండిస్తున్నారు. అధికారులు స్పందించి ఇప్పటికైనా రహదారి నిర్మాణం చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.



## బాధితులకు నిత్యావసర సరుకుల పంపిణీ

**నాగిరెడ్డిపేట్,ఫిబ్రవరి24(ప్రజాజ్యోతి):** మండలంలోని నాగిరెడ్డి పేట గ్రామానికి చెందిన పుల్ల మణెమ్మ నివాసపు పూరిగుడిసె శుక్రవారం అర్ధరాత్రి అగ్నిప్రమాదంతో దగ్ధమవ్వడంతో సోమవారం బాధిత కుటుంబానికి మండల కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ నర్సింహా రెడ్డి 25 కిలోల బియ్యం,బట్టలు అలాగే నాగిరెడ్డిపేట్ గ్రామ అధ్యక్షులు సాయగౌడ్ నిత్యావసర సరకులు,అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పారుఖ్ సాబ్,పల్లె రాజు, మన్నే యాదగిరి, విజయ్,గుమస్తా రమేష్, సాయ గౌడ్, పెంటయ్య, సాయిలు, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అభ్యర్థులకే టీజెఎస్ మద్దతు


**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** శాసన మండలి ఎన్నికల్లో కాంగ్రెస్ మద్దతుతో పోటీ చేస్తున్న అభ్యర్థులకే మద్దతు ఇస్తున్నట్లు తెలంగాణ జన సమితి నాయకులు తెలిపారు. ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కోదండరామ్ ఆదేశాల మేరకు సోమవారం నిజామాబాద్ నగరంలో పార్టీ నేతల అత్యవసర సమావేశం నిర్వహించారు. పట్టభద్రుల నియోజకవర్గ ఎన్నికల్లో నరేందర్ రెడ్డికి, టీచర్స్ స్థానం కోసం పోటీ చేస్తున్న వై.అశోక్ కు తమ పార్టీ మద్దతు ప్రకటిస్తుందని టీజెఎస్ నేతలు దువ్వ వెంకట్, కిరణ్ తెలిపారు. నరేందర్ రెడ్డి , అశోక్ ల గెలుపు కోసం తాము విస్తృతంగా ప్రచారం చేస్తానని పేర్కొన్నారు.




## పోలింగ్ కేంద్రానీ పరిశీలించిన సబ్ కలెక్టర్ కిరణ్మయి

**ప్రజా జ్యోతి జుక్కల్ ఆర్సీ ఫిబ్రవరి 24 పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు ఈ నెల 27 న జరిగే ఎన్నికలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి సూచించాడు.పెద్ద కొడపగల్ మండల కేంద్రంలోనీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ దశరథ్, అర్ఐ అంజయ్య ఉన్నారు.**

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిచేది బీజేపీ అభ్యర్థులే







**మొదటి పేజీ తరువాయి...**

గెలిపించేందుకు బీఆర్ఎస్ అభ్యర్థిని పెట్టలేదని కాంగ్రెస్ అంటోంది మరి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని ఎందుకు నిలబెట్టలేదు ఉపాధ్యాయులకు 5 డిఎలు ఎన్నికలకు ముందు క్లియర్ చేస్తామని చెప్పి ఒక్కటి కూడా చేయలేదు. పీఆర్సి ఇవ్వలేదు, సిపిఎస్ రద్దు చేసి ఓపిఎస్ అమలు చేయలేదు దేశంలో ఎక్కడా తెలంగాణ లాంటి పాలన లేదని అభివృద్ధిలో తెలంగాణ మోడల్ అని చెప్తున్నారు. ప్రజల్ని మోసం చేయడమే కాంగ్రెస్ పార్టీ మోడల్ ఆరు గ్యారెంటీల పేరుతో 420 హామీలిచ్చారు అన్ని చేస్తున్నామని శ్వేతపత్రం విడుదల చేస్తారు. క్షేత్రస్థాయికి వెళ్తే పథకాలు అందడం లేదు కొందరికి ఇచ్చి అందరికి ఇచ్చామని ప్రజలను మోసం చేస్తున్నారు. రైతు రుణమాఫీ, రైతు భరోసా, మహిళలకు 2500 పింఛన్, పింఛన్ల పెంపు, ఉద్యోగాల భర్తీ, నిరుద్యోగులకు 4 వేల భృతి, అమ్మాయిలకు స్కూటీలు, పై చదువులకు రుణాలు ఇస్తామని ఏ ఒక్క హామీ నెరవేర్చలేదు ఇక్కడ టీచర్ ఎమ్మెల్సీనే నిలబెట్టలేదు. సీఎం ప్రచారానికి వచ్చి ఎవరిని ఓట్లడుగుతారు గ్రాడ్యుయేట్లు మీకు ఎందుకు ఓటెయ్యాలి కేసీఆర్ చేసిన మోసం కంటే సీఎం రేవంత్ రెడ్డి ఎక్కువగా మోసం చేస్తున్నారు. తెలంగాణలో మార్పు కోసం ఎన్నికల్లో హామీలను నమ్మి ప్రజలు అధికారం ఇచ్చారు సోనియాగాంధీ పుట్టిన రోజు డిసెంబర్ 9 తర్వాత అన్ని హామీలు నెరవేరుస్తామని చెప్పినా 14 నెలలు దాటినా అమలు చేయలేదు మీరు చెప్పిన ఏ డిక్లరేషన్ అయినా అమలు చేసారా మాట్లాడితే రాష్ట్ర ఖజానా ఖాళీ అయిందంటున్నారు. ఎన్నికలకు ముందే కేసీఆర్ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని తెలియదా

**ఖాళీ ఖజానా ఉందని తెలియదా..**

ఇప్పుడు జరిగే ఎన్నికలకు చాలా ప్రాధాన్యత ఉంది ఎన్నికల్లో పాల్గొనేది విద్యావంతులు, మేధావులు ఈ ఎన్నికలు తెలంగాణ భవిష్యత్తుకు మార్గనిర్దేశం చేసే ఎన్నికలు తెలంగాణలో సీఎం రేవంత్ రెడ్డి అనుభవం లేని పాలన సాగిస్తున్నాడు. హామీలను దృష్టి మళ్లించేందుకు సీఎం రోజుకొక మాట మాట్లాడుతున్నాడు. మోడీ నాయకత్వంలో దేశం దీక్షిత్ భారత్ గా ముందుకు సాగుతోంది. కోవిడ్ తర్వాత ధనిక దేశాలు ఆర్థికంగా చతికిల పడితే కింద పడకుండా మోడీ అభివృద్ధి వైపు తీసుకెళ్లాడు. 12 లక్షల వరకు టాక్స్ బెనిఫిట్ అందించారు. కేంద్ర బడ్జెట్ ప్రతి కుటుంబంలో సంతోషాన్ని నింపింది. 8 ఎంపీ స్థానాలను ఇచ్చిన తెలంగాణ ప్రజల అభివృద్ధి కోసం ఇక్కడ డబుల్ ఇంజిన్ సర్కార్ రావాలి. హర్యానా, మహారాష్ట్ర, ఢిల్లీలో బీజేపీ జెండా పాతినం. ఎస్.ఎల్.బి.సి టన్నెల్ కూలిన ఘటనలో 42 మంది బయటపడ్డారు. మరొక 8 మంది ఆచూకీ ఇప్పటికి తెలియలేదు. ఈ ఘటనపై సీఎంకు సీరియస్ నెస్ లేదని స్పష్టం అవుతుంది. ఈ సమయంలో ఎప్పటికప్పుడు సమీక్షించాల్సిన సీఎం ఎన్నికల ప్రచారంలో ఉన్నారు. బీజేపీ మూడు ఎమ్మెల్సీ స్థానాలను గెలవబోతుంది. గెలిచే అభ్యర్థులను ఓడించేందుకు డబ్బులు తీసుకుని టికెట్ ఇచ్చారన్న ప్రచారాన్ని ఓ వర్గం మీడియా చేస్తోంది ఇది ముమ్మాటికీ కుట్రలో భాగమే. ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిచేది బీజేపీ అభ్యర్థులే అని అన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల రివ్యూ మీటింగ్‌లో పాల్గొన్న ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు





**ప్రజా జ్యోతి జుక్కల్ ఆర్సీ ఫిబ్రవరి 24** మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్- కరీంనగర్ ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు బిచ్కుంద మండల కేంద్రంలోని బండాయప్ప ఫంక్షన్ హాల్ లో బిచ్కుంద,జుక్కల్,మద్నూర్,డోంగ్లి మండలాల నాయకుల రివ్యూ మీటింగ్ లో జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు పాల్గొన్నారు.కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి "అల్ఫోర్స్" వూట్కూరి నరేందర్ రెడ్డి గెలుపే లక్ష్యంగా పని చేయాలని క్యాడర్ ను ఆదేశించారు. పట్టభద్రుల లిస్ట్ తీసుకొని వారి ఇంటికి వెళ్లి ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి,ఉద్యోగ నియామకాలు తదితర అంశాలను వివరించారు.ప్రజా ప్రభుత్వానికి అండగా నిలబడాలని కోరాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

# ఉద్యోగులూ...! జర జాగ్రత్త ఆదమరిస్తే సస్పెన్షన్..!

**ఉద్యోగులు ప్రచారంలో పాల్గొన్నా,మద్దతు తెలిపినా..?**
**ప్రత్యేక నిఘా ఉంచిన ఎన్నికల ఉన్నతాధికారులు..!**
**గతంలో పలువురిపై సస్పెన్షన్!**
**వాట్సప్, ఫేస్‌బుక్, ట్విట్టర్, ఇన్‌స్ట్రాగాం పోస్టులపై కూడా నిఘా..!**






**రామారెడ్డి ఫిబ్రవరి 24 (ప్రజా జ్యోతి)** ఈనెల 27న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికలకు ఏర్పాట్లు జిల్లా అధికారులు సర్వం సిద్ధం చేశారు. ప్రభుత్వ ఉద్యోగులు జాగ్రత్తగా వ్యవహరించాల్సిన సమయమిది. ఎన్నికల నిబంధనలు అమలులో ఉన్నతాధికారులు పక్కాగా వ్యవహరిస్తున్నారు. ఉద్యోగులు ప్రచారంలో పాల్గొన్నా, మద్దతు తెలిపినా సస్పెన్షన్ వేటు పడనుంది . కేవలం తమ విధులకే పరిమితం కావాలి తప్ప ఏ రాజకీయ పక్షానికి కొమ్ముకాయొద్దని ఎన్నికల అధికారులు సూచిస్తున్నారు. నిరంతర నిఘాతోపాటు వాట్సప్, ఫేస్‌బుక్, ట్విట్టర్, ఇన్‌స్ట్రాగాం పోస్టుల పైనా ఓ కన్నేశారు.

### సభలు.. సమావేశాలు వద్దు..?

ప్రభుత్వ ఉద్యోగులు తమను ఎవరూ గమనించడం లేదనుకుని ఎవరి సభలో నైనా లేదా సమావేశంలో నైనా పాల్గొంటే వేటు పడినట్లే. దానికి సంబంధించి వీడియో లేదా ఫొటోలు ఎన్నికల అధికారులకు అందినా, సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేసినా జరగాల్సిన నష్టం జరుగుతుంది.నిరంతర నిఘా ఉంటున్న నేపథ్యంలో రాజకీయ పార్టీలు ఏర్పాటు చేసే సభలు, సమావేశాలకు హాజరు కాకపోవడమే ఉత్తమం. గతంలో ఎన్నికల కోడ్ అమలులోకి రాగానే కొన్ని శాఖల పై వేటు వేశారు. అప్పట్లో , ఎన్నికల ప్రచారంలో చురుగ్గా పాల్గొనేవారు. ప్రస్తుతం దూరంగా ఉంటున్నారు. వివిధ రాజకీయ పార్టీల నాయకులు ఫోన్లు చేసి, మద్దతు కోరినా దయచేసి తమను ఎన్నికల్లోకి లాగొద్దని కోరుతున్నారు.అని సమాచారం..!

### సెల్ ఫోన్లతో కష్టాలు..!

స్మార్ట్ ఫోన్లలో అధునాతన ఫీచర్లు అందు బాటులో ఉన్నాయి. ఈ క్రమంలో ఉద్యోగులు ఫేస్‌బుక్, వాట్సాప్ గ్రూపుల్లో రాజకీయ పార్టీలకు అనుకూలంగా లేదా ప్రతికూలంగా పోస్టులు వు చేస్తే ఎన్నికల సంఘం చర్యలు తీసుకోనుంది. తొలుత విధుల నుంచి తొలగించాకే మరో ఆలోచన ఉంటుంది.

### ఉద్యోగులు ఎటువైపు...?

ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగులు ఏ పార్టీ వైపు ఉన్నారన్న చర్చ జరుగుతోంది. కొన్ని సంఘాలు ప్రభుత్వానికి అనుకూ ముంటే, మరికొన్ని ప్రతికూల మంటున్నాయి. బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి ఓసే లేదు..? ప్రభుత్వం ఉద్యోగుల సమస్యలను పట్టించుకోకుండా ఆశించిన ప్రయోజనాలను కల్పించ లేక పోయిందన్న ఆరోపణలున్న నేపథ్యంలో వారి తీర్పు ఎలా ఉంటుందోనన్న ఉత్కంఠ నెలకొంది. సీపీఎస్ విధానం పై ఉద్యోగులు ప్రభుత్వంపై గుర్రుగా ఉన్న విషయం తెలిసిందే. పాత పెన్షన్ విధానాన్ని ఎవరు అమలుపరిస్తే వారికే తమ మద్దతు ఉంటుందని అంతర్గతంగా నిర్ణయించుకున్నట్లు సమాచారం. అదేవిధంగా ఇటీవల ధర్నాలు నిర్వహించిన ఔట్సోర్స్, కాంట్రాక్ట్, అంగన్వాడి, ఆశ వర్కర్స్, లాంటివారు. ఎలక్షన్లపై అధికార పార్టీపై విముఖత చూపే ప్రభావం ఉందని మేధావి వర్గం భావిస్తోంది అని సమాచారం.

# నిబంధనలకు విరుద్ధంగా ముందస్తు అడ్మిషన్‌లు.. అధిక ఫీజులు వసూళ్లు చేస్తున్న ప్రయివేట్, కార్పొరేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి

## పి డి ఎస్ యు రాష్ట్ర కార్యదర్శి జి సురేష్




**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి ఫిబ్రవరి 24.** ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థుల ఐక్యత పీ డి.ఎస్.యు కామారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ అధికారి కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా పిడిఎస్యు రాష్ట్ర కార్యదర్శి జి సురేష్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా విద్యా పూర్తిగా వ్యాపారమయమైంది. గల్లి గల్లికి మోడల్ స్కూల్స్,ఈ టెక్నో, ఫౌండేషన్,ఈ-టెక్నో, డిజీ, మెడిసిన్,ఐఐటి ఫౌండేషన్, సివిల్స్ లాంటి తోక పేర్లు తగిలించుకొని యదేచ్ఛగా లక్షల్లో ఫీజులు వసూళ్లకు పాల్పడుతుంటే సంబంధిత విద్యాశాఖ అధికారులు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యం వహిస్తున్నాయి. ఒకే పాఠశాల పేరుతో సబ్ క్యాంపస్ లను కనీస వసతులు లేకుండానే పాఠశాలలను ప్రారంభిస్తున్నారు. ఉపాధ్యాయ అర్హత లు లేకుండానే టీచర్లుగా నియమించుకుంటున్నారు. రేకుల షెడ్ల నుండి మొదలుకొని, అప్ స్టేర్ బిల్డింగ్ లలో తరగతి గదులను నిర్వహిస్తున్నారు. ఈ రెండు విద్యా నియమాలకు విరుద్ధమైనవి. విద్యార్థులకు ప్రమాదకరమైనవి. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా త్రాగడానికి నీరు, వాష్ రూమ్స్, తరగతి గదులలో ఫ్యాన్లు, వెలుతురు లేకుండానే చీకటి గదుల్లో వేలాది మంది విద్యార్థులను విద్యాసంస్థల యాజమాన్యాలు తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారు. విద్యార్థులకు కల్పించాల్సిన సౌకర్యాల పట్ల నిర్లక్ష్యాన్ని వహిస్తూ నాసీ రకమైన విద్యని అందిస్తూ వేలల్లో , లక్షల్లో ఫీజులను విపరీతంగా దండుకుంటున్నారు. మరోపక్క విద్యా సంవత్సరం ముగించక ముందే పాఠశాలు, చట్ట విరుద్ధంగా కరపత్రాలు,బ్యానర్లు,యాడ్స్ తో ప్రచారం చేస్తూ టీచర్స్ ని, కొంతమంది పిఆర్వో లను ఏర్పాటు చేసుకొని అడ్మిషన్ క్యాంపియన్ చేయాలంటూ పంపిస్తున్నారు. దీనిని పి డి యస్ యూ విద్యార్థి సంఘంగా తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం. తక్షణమే విద్యాశాఖ అధికారులు,పేరెంట్స్ ప్రమేయంతో ఫీజులు నిర్దేశించాలని, ప్రతి ప్రైవేట్,కార్పొరేట్ పాటశాలల్లో పేరెంట్స్ కమిటీ లు నియమించాలని, ముందస్తు అడ్మిషన్లకు పాల్పడుతున్న పాఠశాల చర్యలు తీసుకోవాలని పి డి యస్ యూ, గా విజ్ఞప్తి చేస్తున్నాం ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు రాష్ట్ర నాయకులు రాందాస్ జిల్లా నాయకులు సతీష్, రాకేష్, బాబు ,తదితరులు పాల్గొన్నారు.







# చిన్నారుల వైద్య ఖర్చులకు ఆర్థిక సహాయం

## మాజీ జెడ్పిటిసి నారెడ్డి మోహన్ రెడ్డి

**రామారెడ్డి ఫిబ్రవరి 24 (ప్రజా జ్యోతి)** మండల కేంద్రంలోని చిన్నారుల మెరుగైన వైద్య ఖర్చులకోసం నా రెడ్డి స్వచ్ఛంద సంస్థ ద్వారా ఆర్థిక సహాయం మండలంలోని స్కూల్ తండకు చెందిన ఇద్దరు అక్క చెల్లెలు క్రిమిసంహారక మందు సేవించి ఎల్లారెడ్డిపేటలో చికిత్స పొందుతున్నారని, కుటుంబ సభ్యుల ఆవేదనకు స్పందించి కుటుంబం కడు పేదరికంలో ఉన్నారని, వైద్య ఖర్చుల లో భారంగా స్కూల్ తాండ కాంగ్రెస్ నాయకులు గంగావత్ రవీందర్ మాజీ జెడ్పిటిసి నా రెడ్డి మోహన్ రెడ్డి దృష్టికి తీసుకురావడంతో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో ఉన్న వెంటనే స్పందించి బాధిత కుటుంబానికి 5000/- రూపాయల ఆర్థిక సాయాన్ని నా రెడ్డి స్వచ్ఛంద సంస్థ ద్వారా అందివ్వడం జరిగింది. బాధిత కుటుంబాన్ని ఆదుకోవడానికి దాతలు ముందుకు రావాలని కోరారు. దాతలు పెద్ద మనసుతో తమ యొక్క సహాయాన్ని ఫోన్ పే నెంబర్. 9948484515 కు పంపించగలరని కుటుంబ సభ్యులుగా కోరారు.



## సీఎంకు పట్టభద్రుల టీచర్ల ఓట్లు అడిగి నైతిక హక్కు లేదు

### బిజెపి జిల్లా అధ్యక్షులు దినేష్ కులాచారి

**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** సీఎంకు పట్టభద్రుల టీచర్ల ఓట్లు అడిగి నైతిక హక్కు లేదని బిజెపి జిల్లా అధ్యక్షులు దినేష్ కులాచారి అన్నారు. సోమవారం బిజెపి జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో  ఎమ్మెల్యేలు ధన్‌పాల్ సూర్య నారాయణ గుప్తా, పైడి రాకేష్ రెడ్డిలతో కలిసి దినేష్ కులాచారి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి దగ్గర 100 కోట్లు తీసుకొని సుడిగాలి పర్యటన చేశారని విమర్శించారు. గెలిచిన 15 నెలల కాలంలో పట్టభద్రులకు ఏం చేశారు, టీచర్లకు ఏం వేలగబెట్టారని ప్రశ్నించారు. సీఎం రేవంత్ రెడ్డి కాలంలో 400 రైతులు, 100 మంది ఆటో డ్రైవర్లు, 57 మంది విద్యార్థులు ఆత్మహత్య చేసుకున్నారని ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి అన్నారు. నేటికైనా నాలుగు ఇండ్లు, నాలుగు ఉద్యోగాలు, నాలుగు రేషన్ కార్డులు, టీచర్లకు నాలుగు  డిఏలు ఇచ్చారా అని ప్రశ్నించారు.  సీఎం ప్రసంగం అంతా బిజెపిని, మంత్రి కిషన్ రెడ్డిని తిట్టడానికి ఉపయోగించారని తెలిపారు.  విద్యార్థినులకు ఇస్తానన్న స్కూటీలు, నిరుద్యోగ భృతి 4000/ సంవత్సరానికి రెండు లక్షల ఉద్యోగాలు ఏమాయే అని ప్రశ్నించారు. గ్రాడ్యుయేట్లకు  5 లక్షల లోను ఇస్తానని ఎగనామం పెట్టాడని విమర్శించారు.  కోచింగ్ సెంటర్లలో చదువుకొని ఉద్యోగాలు రాక అడ్డ కూలీలుగా తయారవుతున్నారని ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ అన్నారు.ఏం ముఖం పెట్టుకొని ఓట్లు అడుగడానికి వచ్చారని ప్రశ్నించారు.  సంక్రాంతికి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు ఇస్తానని ప్రగల్బాలు పలికి ఏ ఒక్కటి కూడా నేటికి అమలు చేయలేదని విమర్శించారు.  బిజెపి అభ్యర్థి అంజిరెడ్డి గెలిస్తేనే పోరాడే శక్తి పట్టభద్రులకు ఉంటుందన్నారు. సీఎం అహంకారం తన మాటలలో కొట్టొచ్చినట్టు కనిపించిందన్నారు. ఆల్ ఫోర్స్ నరేందర్ రెడ్డి గెలిచినా ఓడిన కాంగ్రెస్ పార్టీకి ఒరిగేది ఏమీ లేదని సీఎం అనడం నైతికంగా నరేందర్ రెడ్డి ఓటమిని అంగీకరించడమే అని అన్నారు. ఢిల్లీకి డబ్బు సంచులు మోయడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి టైం సరిపోతలేదని విమర్శించారు.  సుడిగాలి పర్యటన ద్వారా కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థులకు ఒరిగిందేమీ లేదన్నారు. రాష్ట్రమంతటా బిజెపి పవనాలు ఇస్తున్నాయని ఇద్దరు ఉపాధ్యాయ ఎమ్మెల్సీలు ఒక పట్టభద్ర ఎమ్మెల్సీ బీజేపీ పార్టీ అభ్యర్థులే గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు పల్లె గంగారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి పోతనకర్ లక్ష్మీనారాయణ, బిజెపి ఫ్లోర్ లీడర్ స్రవంతి రెడ్డి, కోడూరు నాగరాజు, గంగోనే గంగాధర్, నాగోల్ల లక్ష్మీనారాయణ,రాజు పాల్గొన్నారు.

## ఓటు హక్కు వినియోగించుకునేలా వెసులుబాటు కల్పించాలి

### జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి ఫిబ్రవరి 24.** ఈ నెల 27న నిజామాబాద్, కరీంనగర్, మెదక్, ఆదిలాబాద్ పూర్వ జిల్లాలతో కూడిన కరీంనగర్ నియోజకవర్గ పట్టభద్రుల, ఉపాధ్యాయుల శాసన మండలి ఎన్నికల పోలింగ్ జరగనున్న సందర్భంగా ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించు కునేందుకు వీలుగా ప్రైవేట్ సంస్థలలో పని చేస్తున్న వారికి సంబంధిత యాజమాన్యాలు వెసులుబాటు కల్పించాలని జిల్లా కలెక్టర్  ఆశిష్ సాంగ్వాన్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 27న (గురువారం) ఉదయం 8.00 గంటల నుండి సాయంత్రం 4.00 గంటల వరకు ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కొనసాగుతుందని తెలిపారు. జిల్లాలోని వ్యాపార, వాణిజ్య, పారిశ్రామిక సంస్థలు, ఇతర అన్ని సంస్థల యాజమాన్యాలు, నిర్వాహకులు తమ సంస్థలలో పని చేసే పట్టభద్రుల నియోజకవర్గాలలో ఓటర్లుగా నమోదైన ఉద్యోగులు, కార్మికులకు ఓటు హక్కు వినియోగించుకునేలా సౌకర్యాలను కల్పించాలని అన్నారు. పోలింగ్ రోజున ఓటు హక్కు కలిగి ఉన్న వారు నిర్ణీత సమయంలోపు ఓటు వేసేందుకు వీలుగా వారికి విధులకు ఆలస్యంగా హాజరు కావడానికి అనుమతించడం, షిఫ్ట్‌ల సర్దుబాటు, తక్కువ పని గంటలు కేటాయించడం వంటి వెసులుబాటు కల్పించాలని కలెక్టర్ ఆయా యాజమాన్యాలకు సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేస్తూ పట్టభద్రులు, ఉపాద్యాయుల కరీంనగర్ నియోజక వర్గానికి చెందిన ఉద్యోగులు ఓటుహక్కు కలిగియున్న వారు వారి ఓటును వినియోగించుకొనుటకు ప్రత్యేక సాధారణ సెలవు ప్రకటించడం జరిగిందని, ఆయా కార్యాలయాల అధికారులు అట్టి సెలవును మంజూరు చేయవలసిందనీ తెలిపారు.

# ప్రజలు తిరస్కరించినా బీఆర్ఎస్ కుట్రలు మానడం లేదు





### బీజేపీ, బీఆర్ఎస్ మధ్య చీకటి ఒప్పందం

### బీఆర్ఎస్ ను ప్రజలు తిరస్కరించినా కుట్రలు మానడం లేదు

### పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనంలో సీఎం రేవంత్ రెడ్డి

**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** బీజేపీ, బీఆర్ఎస్ కుట్రలు, కుతంత్రాలు చేస్తూ ప్రభుత్వాన్ని బలహీనపర్చాలని చూస్తున్నాయని, నాలుగు కోట్ల ప్రజల ఆలోచనలతో ఎన్నికైన ప్రజాప్రభుత్వమని తమదని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని భూమారెడ్డి కన్వెన్షన్ హాలులో సోమవారం నిర్వహించిన పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన ప్రసంగించారు. ప్రజలు తిరస్కరించినా బీఆర్ఎస్ కుట్రలు మానడం లేదని ఆరోపించారు. తెలంగాణతో బీఆర్ఎస్ కు పేరు బంధమే కాదు.. పేగు బంధం లేదని తరిమి కొట్టారన్నారు. కాంగ్రెస్ ను ఓడించాలంటున్న బీఆర్ఎస్ వాళ్లు ఎవరికి ఓటు వేయాలో చెప్పడం లేదన్నారు. ముందు మీ పరిస్థితిని మీరు అంచనా వేసుకోవాలని హితవు పలికారు. అభ్యర్థి లేని ప్రధాన ప్రతిపక్షంగా బీఆర్ఎస్ నిలిచిందన్నారు. 10 నెలల పాలనలో కాంగ్రెస్ ఏమీ చేయలేదని అంటున్న బీఆర్ఎస్ వాళ్లు తమ పదేళ్ల పాలనలో ఏం చేశారోచెప్పాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగుల ఉద్యోగాల నోటిఫికేషన్ కోసం ఎదురు చూస్తూ హైదరాబాద్ లోని అశోక్ నగర్, దిల్ సుఖ్ నగర్ , అమీర్ పేట్ చౌరస్తాల్లోని కోచింగ్ సెంటర్ల చుట్టూ పదేళ్లు తిరగడానికే సరిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. నోటిఫికేషన్ ఇచ్చినట్టే ఇచ్చి వాళ్లే కోర్టులకు వెళ్లారని, పదేళ్లు ఉద్యోగార్థులను కోచింగ్ సెంటర్ల చుట్టూ తిప్పారన్నారు. ఎంతో మంది నిరుద్యోగులు ఆత్మహత్యలు చేసుకున్నారన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన 10 నెలల కాలంలో 55,163 ఉద్యోగాలను భర్తీ చేశామని, ఇందులో 11వేల టీచర్లు, 15వేల పోలీసులు, 6వేల మెడికల్ సిబ్బందితోపాటు ఇతర ఉద్యోగాలను భర్తీ చేసింది వాస్తవం కాదా..? అని ప్రశ్నించారు. ఇన్ని చేశాం కాబట్టే తాము పట్టభద్రులను ఓట్లు అడుగుతున్నామన్నారు. టీచర్ల బదిలీలు, ప్రమోషన్లను పూర్తి చేశామని, తండాలు, గూడెంలలో టీచర్లను భర్తీ చేశామన్నారు.  ప్రభుత్వ ఉద్యోగులకు ప్రతి నెలా ఒకటో తేదీనే జీతాలు ఇస్తున్నామన్నారు. టాటా కంపెనీతో ఒప్పందం చేసుకుని 65 ఐటీఐలను అడ్వాన్సడ్ టెక్నాలజీ సెంటర్లుగా అప్ గ్రే చేశామని, యంగ్ ఇండియా స్కిల్స యూనివర్సిటీని దేశంలో ఎక్కడా లేని విధంగా పబ్లిక్, ప్రైవేట్ భాగస్వామ్యంతో ప్రారంభించామని, యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివరిటీని ప్రారంభించామని వివరించారు. ఇన్ని చేసిన తమకే ఓటు అడిగే హక్కు ఉందని పేర్కొన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓడినా ప్రభుత్వానికి వచ్చే నష్టం ఏమీ లేదని, కానీ పట్టభద్రులు, రైతులు, ఉద్యోగుల తరఫున శాసన మండలిలో మాట్లాడే వ్యక్తి లేకుండా పోతారని రేవంత్ రెడ్డి అన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకొని విద్యావేత్త అయిన నరేందర్ రెడ్డిని తమ పార్టీ తరఫున బరిలోకి దించామన్నారు. ఆయన మీకు,  ప్రభుత్వానికి మధ్య వారధిలా పని చేస్తారన్నారు. ఈ ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి శ్రీధర్  బాబు, జూపల్లి క్రిష్ణారావు, ఎమ్మెల్యేలు సుదర్శన్ రెడ్డి, భూపతిరెడ్డి, నాగరాజు, లక్ష్మీకాంత్ రావు, మధన్ మోహన్ తదితరులున్నారు.

### ఫామ్ హౌస్‌లో పడుకునే నాయకులకు విమర్శించే అర్హత లేదు : పీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేశ్ కుమార్ గౌడ్

విజన్ ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని విమర్శించే అర్హత ఫామ్ హౌస్ లో పడుకునే నాయకులకు లేదని పీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన ప్రసంగించారు. ఉద్యోగాలు, నీళ్ల  కోసమే తెలంగాణ సాధించుకున్న తెలంగాణలో 10 ఏళ్లలో బీఆర్ఎస్ 10 ఏళ్ల కాలంలో 50వేలకు మించి ఉద్యోగాలు భర్తీ చేయలేదని, తమ ప్రభుత్వం వచ్చిన 9 నెలల్లో 56వేల ఉద్యోగాలను రేవంత్ భర్తీ చేశారన్నారు. ప్రతి ఖాళీని భర్తీ చేస్తామన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం 2 కోట్ల ఉద్యోగాలను భర్తీ చేస్తామని చెప్పి ఉన్న ఉద్యోగులను పీకేసిందని, ప్రభుత్వ రంగ సంస్థలను మూసివేసిందని విమర్శించారు. రాష్ట్రానికి బీజేపీ ఎంపీలు బడ్జెట్ లో తీసుకువచ్చి సున్నా అని, దీనిపై పట్టభద్రులు ప్రశ్నించాలని పిలుపునిచ్చారు. ఏ ముఖం పెట్టుకొని ఓట్లు అడుగుతారని అన్నారు. తాము జిల్లాకు 5కళాశాలలు తెచ్చామని, తెయూ ఇచ్చిందే కాంగ్రెస్ అని అన్నారు. సీఎం జిల్లాపై ప్రత్యేక దృష్టి సారించారని, అన్ని రంగాల్లో జిల్లాను అభివృద్ధి చేస్తూ ముందుకు తీసుకు వెళ్తామన్నారు. నరేంద్ రెడ్డిని ఆశీర్వదించాలని కోరారు.

### ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా ఏ మొహం పెట్టుకుని

# సీఎం ప్రచారం చేస్తున్నారు

### అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ





**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:**  కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా ఏ మొహం పెట్టుకుని సీఎం రేవంత్ రెడ్డి జిల్లా పర్యటనకు వచ్చారని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ ప్రశ్నించారు. పట్టభద్రుల,టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం నగరంలో చంద్రశేఖర్ కాలనీలో రీజినల్ లైబ్రరీలో ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ  సిద్దుల గుట్ట మీద ఒట్టు పెట్టి ఇప్పటివరకు ఒక్క హామీ నెరవేర్చకుండా ఏ మొఖం పెట్టుకొని నిజామాబాద్ కు ఓటు అడగటానికి వచ్చారో సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.జాబ్ క్యాలెండర్ ద్వారా ప్రభుత్వం ఇస్తానన్న 2 లక్షల ఉద్యోగాలలో నిజామాబాదు యువతకు ఎన్ని ఇచ్చారో చెప్పాలన్నారు. రూ.4 వేల భృతి ఎంత మంది నిరుద్యోగులకు ఇచ్చారని,రూ.2500 ఎంత మంది ఆడపచులకు ఇచ్చారని ప్రశ్నించారు. రూ. 6 వేల కోట్ల ఫీజు రియింబర్స్ మెంట్ బకాయిలతో ఎస్సీ,ఎస్టీ,బీసీ ల విద్యార్థులు చదువులకు దూరం అయ్యే పరిస్థితిని కాంగ్రెస్ ప్రభుత్వం కల్పించించదని మండిపడ్డారు. జిల్లా జర్నలిస్ట్ లకు ఇందిరమ్మ ఇండ్లు,వారి సంక్షేమనికి ఎన్ని నిధులు కేటాయించారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగుల తరుపున మండలిలో ప్రశ్నించే గొంతు వినపడాలంటే బీజేపీ బలపరిచిన పట్టభద్రుల అభ్యర్థికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు నాగోళ్ళ లక్ష్మి నారాయణ,మండల అధ్యక్షులు ఆనంద్ రావు,బీజేపీ నాయకులు వినోద్,మాస్టర్ శంకర్,గంగాధర్,మఠం పవన్,ఆనంద్,సాయి ప్రవీణ్,నాయకులు తదితరులు పాల్గొన్నారు.